గంభీరావుపేట: మండల కేంద్రంలో ధర్నా చేస్తున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, నాయకులు

సిరిసిల్ల పట్టణంలో రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హుందాగా మాట్లాడు రేవంత్..

- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

గంభీరావుపేట, ఫిబ్రవరి 5: అబద్ధపు ప్రచారంతో అధికారంలోకి వచ్చావు.. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నావు.. ఇకనైనా హుందాగా మాట్లాడు.. దశాబ్దాల కాలం పోరాటం చేసి స్వరాష్ట్రం సాధించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విమర్శించే స్థాయి నీది కాదు.. అని సీఎం రేవంత్‌రెడ్డిపై నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ అమర వీరుల స్తూపం వద్ద ప్రధాన రహదారిపై బైఠాయించి రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినదించి ధర్నా చేశారు. అనంతరం సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కొండూరి మాట్లాడుతూ, కేసీఆర్ తన ప్రాణాలను పణంగాపెట్టి 14ఏండ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేసి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, అలాంటి వారిని విమర్శిస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సంస్కారం లేని అసమర్థుడిని కాంగ్రెస్ అధిష్టానం సీఎం చేసిందని మండిపడ్డారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, జడ్పీ కో ఆప్షన్ అహ్మద్, నాయకులు లింగన్నగారి దయాకర్‌రావు, సుతారి సంపూర్ణ, రాజేందర్, కమ్మరి రాజారాం, వెంకటియాదవ్, మోతె రాజిరెడ్డి, లింగం యాదవ్, వహీద్, బాల్‌రెడ్డి, దుబాసి రాజు, ఎగదండి స్వామి, పిట్ల బాబు, శంకర్, శ్రీనివాస్‌గౌడ్, షఫీ, ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల అంబేద్కర్ చౌక్‌లో నిరసన

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 5: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో పాటు చిత్రపటాలను దహనం చేసి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ, ఎన్నికల హామీలను అమలు చేయలేక అసహనంతో రేవంత్‌రెడ్డి ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన చార్‌సా బీస్ హామీలను నిలబెట్టుకోలేక అసహనంతో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి ఉపయోగిస్తున్న భాషతో ప్రజల చేతుల్లో పరాభవం తప్పదని హెచ్చరించారు. డబ్బు సంచులతో మేనేజ్ చేసుకుని సీఎం పదవీని తెచ్చుకున్న రేవంత్.. మమ్మల్ని ఏమీ చేయలేవన్నారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపిన ఘనుడు కేసీఆర్ అని కొనియాడారు. సిరిసిల్ల అంబేద్కర్ సాక్షిగా హెచ్చరిస్తున్నాం వెంటనే ఎన్నికల హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. కాగా, అంబేద్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసే క్రమంలో బీఆర్ఎస్ నాయకులు, పోలీసుల మధ్య తోపులాట జరిగింది. చివరికి బీఆర్ఎస్ నాయకులు రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని దహనం చేశారు.



సిరిసిల్ల పట్టణంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కేసీఆర్ కాలిగోటికి సరిపోవు..

- వీధిరౌడీలా విమర్శించడం కాదు
- 'చార్‌సా బీస్' హామీల అమలెప్పుడో చెప్పాలి
- చేతకాకుంటే కుర్చీ దిగిపోవాలి
- ప్రజా క్షేత్రంలో నిలదీసే రోజు త్వరలోనే వస్తుంది
- సీఎం రేవంత్‌రెడ్డిపై నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య మండిపాటు

తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 5: 'తెలంగాణ రాష్ట్ర ప్రదాత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాలిగోటికి నువ్వు సరిపోవు.. వీధిరౌడీలా విమర్శించడం కాదు.. 'చార్‌సా బీస్' హామీల అమలెప్పుడో చెప్పాలి.. పాలన చేతకాకుంటే వెంటనే కుర్చీ దిగిపోవాలి.. ప్రజా క్షేత్రంలో మిమ్మల్ని నిలదీసే రోజు త్వరలోనే వస్తుంది.. అని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కొండూరి మాట్లాడారు. రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్న తీరును బట్టి ఆయనకు గౌరవం ఇచ్చి మాట్లాడడం వృథా అని అన్నారు. ముఖ్యమంత్రి స్థాయికి ఉన్న విలువను దిగజార్చిన వ్యక్తి రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. తన మాట తీరును మార్చుకుంటా.. అని చెప్పిన కొన్ని గంటల వ్యవధిలోనే తన నిజస్వరూపాన్ని బయటపెట్టాడని మండిపడ్డారు. రాజకీయాల్లో అసహనంతో కాకుండా సందర్భానుసారంగా మాట్లాడాలని సూచించారు. చదువు సంధ్యా రాని వ్యక్తి సీఎం కావడంతోనే పరిస్థితి ఇలా ఉందన్నారు. అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లయినా ప్రజలంతా కేసీఆర్ వెంటే ఉన్నారన్న బాధతో ఇంద్రవెల్లి, సెక్రటేరియేట్‌లో జరిగిన సమావేశాల్లో మాట్లాడిన తీరు అందరూ చీత్కరించుకునే విధంగా ఉందన్నారు. సిద్ధాంత పరంగా విమర్శలు ఉండాలని సూచించారు. కాంగ్రెస్ కాని వ్యక్తి మీ చేతకాని తనంతో మీకు నాయకుడిగా ఉన్నారనే విషయాన్ని ఆ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. పూర్తిగా ఆంధ్రా డైరెక్షన్‌లో సీఎం పని చేస్తున్నారని ఆరోపించారు. గతంలో ఎంతో మంది తెలంగాణ కోసం పోరాడారని, రాష్ట్రాన్ని సాధించే వరకు గాంధేయ మార్గంలో పని చేసిన వ్యక్తి కేసీఆర్‌పై విమర్శలు చేస్తున్న రేవంత్‌రెడ్డికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ప్రభుత్వానికి ఉన్న ఐదేండ్ల కాలంలో ప్రజల అభివృద్ధి కోసం పని చేయాలని సూచించారు. చేతకాకుంటే కుర్చీ దిగిపోయి ఇంట్లో కూర్చోవాలని హితవు పలికారు. తోట ఆగయ్య మాట్లాడుతూ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై వీధి రౌడీలా రేవంత్‌రెడ్డి చేసిన విమర్శలు ఉన్నాయన్నారు. పదేండ్ల కాలంలో ప్రజల మన్ననలు పొందిన మహనీయుడు కేసీఆర్ అని కొనియాడారు. గ్లోబల్ ప్రచారంతో అబద్ధాలను నిజాలుగా చూపించి గెలిచిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. అలాంటి రేవంత్‌రెడ్డి కేసీఆర్‌పై మాట్లాడడం సిగ్గుచేటన్నారు. చార్‌సా బీస్ హామీలు ఇచ్చి గెలిచిన మీరు హామీలను అమలుచేసే దిశగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి కాంగ్రెస్ నాయకుడిని ప్రజాక్షేత్రంలో నిలదీసే రోజు త్వరలోనే వస్తుందన్నారు. దేశంలోనే ఇంత చిల్లరగా మాట్లాడిన ముఖ్యమంత్రి ఏ రాష్ట్రంలో లేరన్నారు. రాబోయే రోజుల్లో రేవంత్‌రెడ్డి అహంకారానికి పరాభావం తప్పదన్నారు. ఆరు గ్యారెంటీలు, 420హామీలు అమలు చేయలేని రోజున ప్రజల చేతుల్లో శిక్ష తప్పదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వీర్నపల్లి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజిరెడ్డి, నాయకులు కమ్మరి రాజారాం, ఎండీ సత్తార్, అడ్డగట్ల మురళి, అన్నారం శ్రీనివాస్, దార్ల సందీప్, కుంబాల మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలను నియంత్రించాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- రాజీవ్‌నగర్ బస్తీ దవాఖానలో డీ-అడిక్షన్ ప్రారంభం

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 5: మాదక ద్రవ్యాల నియంత్రణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరారు. మున్సిపల్ పరిధిలోని రాజీవ్‌నగర్‌లో గల బస్తీ దవాఖానలో ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌ను ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి సోమవారం ప్రారంభించి, మాట్లాడారు. గంజాయి, మత్తు పదార్థాల బారిన యువత పడకుండా సీఎం ఆదేశాల మేరకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువత సన్మార్గంలో నడిపిచేందకు చేపట్టిన చర్యలు అభినందనీయమని కొనియాడారు. ఎస్పీ మాట్లాడుతూ, మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారిని సన్మార్గంలో నడిపించేందుకు డీఅడిక్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో సైకలాజిస్ట్, సైకాలజిస్ట్ వైద్యులతో కౌన్సెలింగ్ తోపాటు ఇతర వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. డీ-అడిక్షన్ సెంటర్‌లో కౌన్సెలింగ్ కోసం దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. గంజాయి మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం కోసం మెసేజ్ యువర్ ఎస్పీ వాట్సాప్ నంబర్ (63039-225 72) సమాచారం ఇవ్వాలన్నారు. కౌన్సెలింగ్ పేర్ల నమోదు కోసం స్పెషల్ బ్రాంచ్ సీఐ అనిల్‌కుమార్ (87126-564 11)ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ ఉదయ్‌రెడ్డి, ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో రజిత, చికోటి సంతోష్, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, సతీశ్, కౌన్సిలర్ పూర్ణ చంద ర్, సీఐ రఘుపతి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All

CHANGE OF NAME
I, DAMARAPALLI MOGILI S/o DANEPALLI RAJAMALLU, R/o: Plot No: 344, Indiramma P.K. Ramaiah colony, NTPC, Ramagundam mandal, Peddapalli dist. TS, have changed my name as DANEPALLI MOGILI S/o. DANEPALLI RAJAMALLU for all purpose.

CHANGE OF NAME
★ Suthari Sampath Kumar, S/o. Mallaiah, H.No. 1-65, Thangallapally Vill & mdl, Rajanna Sircilla Dist. my Name was changed as SUTHARI SAMPATH KUMAR REDDY.
NTK-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

మహిళల రక్షణే ధ్యేయం

- బస్‌లో భరోసాను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ/ వేములవాడ రూరల్, ఫిబ్రవరి 5: ఆర్టీసీ బస్సులో ప్రయాణించే మహిళలు, విద్యార్థులు, ప్రయాణికుల రక్షణే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. బస్‌లో భరోసా కార్యక్రమంలో భాగంగా సోమవారం వేములవాడ ఆర్టీసీ బస్టాండ్‌లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన బస్సులను ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ఆయన ప్రారంభించి, మాట్లాడారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించే వారికి రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో ఆర్టీసీ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగానే ఆర్టీసీ బస్సులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో చోరీలను ఆరికట్టడంతోపాటు మహిళపై దురుసుగా ప్రవర్తించేవారిని కనిపెట్టవచ్చన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం మురళీ కృష్ణ, ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్రాచారి, సీఐ కరుణాకర్, నాయకులు శ్రీనివాస్, సాగరం వెంకటస్వామి, బింగి మహేశ్ పాల్గొన్నారు.

వేములవాడ రూరల్: సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన బస్సును ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎస్పీ అఖిల్ మహాజన్

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

వేములవాడ పట్టణంలోని మహా లింగేశ్వర గార్డెన్‌లో పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి , షాదీముబారక్ చెక్కులను ప్రభుత్వ విప్ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధిపై ఇటీవలే సీఎంతో సమీక్ష నిర్వహించామని, జరుగుతున్న పనులకు హెచ్ఎండీఏ ద్వారా మరో రూ.30 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఇక్కడ తహసీల్దార్ మహేశ్‌కుమార్, నాయకులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వేములవాడ పట్టణం న్యూఅర్బన్ కాలనీకి చెందిన వావిలాల తేజ(18) ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ క్రమంలో బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సోమవారం పరామర్శించారు. ఆయన వెంట కౌన్సిలర్ బింగి మహేశ్ ఉన్నారు.

ఈజీఎస్ ఉద్యోగుల జిల్లా క్యాలెండర్ అవిష్కరణ

వేములవాడలోని తన నివాసంలో ఈజీఎస్ ఉద్యోగుల జిల్లా క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈజీఎస్ ఉద్యోగులు, సిబ్బంది మరింత కష్టపడి జిల్లాను అగ్రగామిలో నిలుపాలని కోరారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు గుడిసెల రమేశ్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ జమీల్, గౌరవాధ్యక్షుడు మంచిగట్ల శ్రీనివాస్, నాగరాజు, సభ్యులు షేక్‌అహ్మద్, అనందమోహన్, రాజనర్సయ్య, ధనుంజయ్, మల్లయ్య, శ్రీనివాస్, తిరుపతి, కరుణాకర్, లక్ష్మణ్, మనోహర్, ఇందిరాజ్యోతి ఉన్నారు.

నేడు ఎగువ మానేరుకు గోదారమ్మ

గంభీరావుపేట, ఫిబ్రవరి 5: నర్మాల ఎగువమానేరు ప్రాజెక్టుకు కూడెల్లి వాగు ద్వారా గోదావరి జలాలు మంగళవారం చేరుకోనున్నాయని డీఈ నర్సింగ్ తెలిపారు. మల్లన్నసాగర్ నుంచి కూడెల్లి వాగు ద్వారా మానేరుకు జలాలు రానున్నాయి. కూడెల్లి వాగుపై చెక్‌డ్యాంలు పూర్తి స్థాయిలో నిండుకుంటూ ఎగువమానేరు వైపు పరుగులు తీస్తున్నాయి. నర్మాల ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 31అడుగులకు గానూ ప్రస్తుతం 22అడుగులు ఉన్నాయి. ఆయకట్టు కింద యాసంగిలో వరి సాగు చేసిన రైతుల పంటలు ఎండిపోకుండా ఉండేందుకు నీటిని విడుదల చేసినట్లు డీఈ తెలిపారు.

దాడి ఎలుగుబంటిదేనా!

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 5: దేవునిగుట్టతండాకు చెందిన గుగులోత్ హరిలాల్‌పై దాడి చేసింది క్రూరమృగం ఎలుగుబంటిదేనా.. ఇంకేదైనా జంతువా.. అనేది అధికారులు సోమవారం నిర్ధారించలేదు. ఎఫ్ఆర్‌వో శ్రీనివాస్‌రావుతోపాటు ఎఫ్ఎస్‌వోలు, ఎఫ్‌బీవోలు, ఇతర అధికారులు గొల్లపల్లి, గుండారం, వీర్నపల్లి అటవీ ప్రాంతంతో పాటు కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని అటవీ ప్రాంతంలో సైతం ఎలుగు బంటి జాడకోసం గాలించారు. దాడి జరిగిన స్థలం గొల్లపల్లి అటవీ ప్రాంతం కాదని.. మాచారెడ్డి అటవీ ప్రాంతంగా అనుమానిస్తున్నారు. దాడి ఎలుగుబంటి చేసిందా.. ఇతర క్రూరమృగం చేసిందా.. అని కూడా అధికారులు నిర్ధారణకు రా లేదు. బాధితుడు హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

రుద్రంగి, ఫిబ్రవరి 5: తాళం వేసిఉన్న ఇంట్లో చోరీ జరిగిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన సుద్దాల భూమయ్య ఆరోగ్యం బాగాలేకపోవడంతో కుటుంబ సభ్యులతో కలిసి కొండగట్టులో ఉంటున్నాడు. సోమవారం మధ్యాహ్నం భూమయ్య కూతురు ఇంటికి రావడంతో తాళం పగులగొట్టి ఉన్నది. తలుపులు తీసి ఉండడంతో చోరీ జరిగిందని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ అశోక్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

కబడ్డీ సెలెక్షన్ టోర్నమెంట్

వేములవాడ, ఫిబ్రవరి5: సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ సెలక్షన్ టోర్నమెంట్‌ను ఈ నెల 8న వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 8న ఉదయం 9గంటలకు వేములవాడ ప్రభుత్వ కళాశాల మైదానంలో నిర్వహించే సెలెక్షన్ టోర్నమెంట్‌కు బాలబాలికలు హాజరుకావాలన్నారు. పోటీలకు ఎంపికైన వారికి కోచింగ్ ఇస్తామని తెలిపారు. ఇక్కడ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ జిందం చక్రపాణి, జిల్లా అధ్యక్షుడు తోట రాము, ఉపాధ్యక్షుడు బొడ్డు రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు తిరుపతి, వేములవాడ మండలాధ్యక్షుడు పిట్టల వెంకటేశ్‌కుమార్ ఉన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల సత్తా

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 5: కరీంనగర్‌లో ఈ నెల 3, 4 తేదీల్లో నిర్వహించిన ఇండో, నేపాల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో వేములవాడ ఒకినవా స్పోర్ట్స్ కరాటే అకాడమీ విద్యార్థులు సత్తా చాటారని అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్ మన్నాన్ తెలిపారు. కటాస్ కుమ్మితే అండర్-14 విభాగంలో ఎండీ అఫ్సర్‌కు బంగారు పతకం, అండర్-8 విభాగంలో ఏ ఆర్యనంద్, సూర్యచంద్ర బంగారు, వెండి పతకాలు సాధించారు. వీరికి కరాటే ఇండియా చీఫ్ ఎల్ నాగేశ్వర్‌రావు, అసోసియేషన్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ పతకాలతోపాటు, సర్టిఫికెట్ అందజేశారు. విద్యార్థులను జిల్లా స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు కొండ దేవయ్య, నాయకులు విజయ్, కూరగాయల శ్రీనివాస్, తిరుపతి, రాజు, దేవయ్య, రాజశేఖర్ అభినందించారు.

అందుబాటులో ఉండాలి.. సమస్యలు పరిష్కరించాలి

- తాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలి
- జీపీ ప్రత్యేక అధికారుల శిక్షణలో కలెక్టర్ జయంతి

కలెక్టర్ అనురాగ్ జయంతికి పూలమొక్క అందజేస్తున్న వేములవాడ దవాఖాన వైద్యులు, సిబ్బంది

కలెక్టరేట్, ఫిబ్రవరి 5: ఇటీవల నియామకమైన ప్రత్యేకాధికారులు నిత్యం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారి సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. సమీకృత కలెక్టరేట్‌లో సోమవారం ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకాధికారుల విధులు, బాధ్యులపై జడ్పీ సీఈవో గౌతంరెడ్డి వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ఈ నెల 7 నుంచి 15 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామాలను అభివృద్ధి చేసేందుకు వచ్చిన మంచి అవకాశాన్ని ప్రత్యేకాధికారులు సద్వినియోగం చేసుకొని, ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామాల్లోని నీటి ట్యాంకర్లకు నీరు వస్తుందా, లేదా తనిఖీ చేయాలని, ఇంటింటికీ నీరు సరఫరా అవుతుందా? లేదా చూసుకోవాలని, ఎక్కడైనా సమస్య వెంటనే గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు. పారిశుధ్య పనులు నిత్యం చేయించాలని ఆదేశించారు. ఆదాయ పన్ను వంద శాతం వసూలు చేయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, డీపీవో రవీందర్, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ జానకి పాల్గొన్నారు.

వేములవాడ దవాఖాన టీమ్‌కు అభినందన

రోగులకు అత్యుత్తమ, నాణ్యమైన వైద్య సేవలందించడం, దవాఖానలో విభాగాల మెరుగైన నిర్వహణకుగాను వేములవాడ ప్రాంతీయ దవాఖానకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్‌క్వాస్) సర్టిఫికెట్ ప్రకటించింది. ఈ క్రమంలో సోమవారం కలెక్టర్ అనురాగ్ జయంతిని వేములవాడ ఏరియా దవాఖాన వైద్యులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారిని కలెక్టర్ అభినందించారు. ఇక్కడ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ మహేశ్‌రావు, వైద్యులు అనిల్, సంతోష్‌చారి, సిబ్బంది ఉన్నారు.

మెడపై కత్తిపెట్టి.. బంగారం చోరీ

కోనరావుపేట, ఫిబ్రవరి 5: వృద్ధురాలి మెడపై కత్తిపెట్టి బంగారు అభరణాలు కాజేసిన ఘటన మంగళ్లపల్లి గ్రామంలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నంది సిద్ధవ్వ-రామయ్య అనే వృద్ధ దంపతులు వ్యవసాయ కూలీ పనులు చేస్తుండేవారు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజామున ఉదయం 3గంటలకు సిద్ధవ్వ కాలకృత్యాలు తీర్చుకునేందుకు ఇంటి ముందుకు ఒంటరిగా వచ్చింది. అప్పటిదాకా దొంగతనానికి వచ్చి కాపుకాస్తున్న దుండగులకు సిద్ధవ్వ కనిపించింది. ఇద్దరు దుండగులు ముఖానికి మాస్కులు ధరించి, కత్తి పట్టుకుని సిద్ధవ్వ వద్దకు వచ్చారు. మెడపై కత్తి పెట్టి చంపేస్తామని బెదిరించారు. వృద్ధురాలి మెడలో ఉన్న మూడు తులాల పుస్తెల తాడు, అరతులం మాటీలు లాక్కెళ్లి, ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. తర్వాత బాధితురాలు కేకలు వేయడంతో భర్త రామయ్య, స్థానికులు అక్కడికి చేరుకొని గాలించగా, దుండగులు అప్పటికే పారిపోయారు. సిద్ధవ్వ ఫిర్యాదు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనా స్థలాన్ని ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్రాచారి, చందుర్తి సీఐ కిరణ్‌కుమార్, ఎస్ఐ ఆంజనేయులు పరిశీలించి, వివరాలు సేకరించారు. సిరిసిల్ల నుంచి డాగ్‌స్క్వాడ్ బృందంతో ఊరంతా గాలింపు చర్యలు చేపట్టారు.

తప్పిపోయిన వృద్ధురాలు

- వెతికి కొడుకుకి అప్పగించిన పోలీసులు

వేములవాడ, ఫిబ్రవరి 5: వరంగల్ జిల్లా శాయంపేట మండలం మైలారం గ్రామానికి చెందిన వైనాల లక్ష్మి (70) కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చి తప్పిపోయింది. ఈమేరకు బాధిత కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, వృద్ధురాలిని గుర్తించి ఆమె కొడుకుకు భిక్షపతికి సీఐ కరుణాకర్ అప్పగించారు. తక్షణమే స్పందించి తల్లిని అప్పగించిన పోలీసులకు భిక్షపతి కృతజ్ఞతలు తెలిపారు.

అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

కలెక్టరేట్, ఫిబ్రవరి 5: ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదు స్వీకరించి, మాట్లాడారు. ప్రజావాణిలో విన్నవించే సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపేలా అధికారులు పనిచేయాలని సూచించారు. కాగా, ప్రజావాణికి మొత్తం 36 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జడ్పీసీఈవో గౌతంరెడ్డి, ఎస్డీసీ గంగయ్య, వేములవాడ ఆర్డీవో మధుసూదన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తాళాలు పగలగొట్టి.. 'డబుల్' ఇండ్